Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.01.120.3

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:1(6), January: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd January 2022
Publication Date:10th February 2022
Publisher: Sucharitha Publication, India

# మహాభారతం శాంతి,అనుశాసనిక పర్వాలు - రాజధర్మాలు

**రాఘువేంద్ర రావు ,**
తెలుగు ఉపన్యాసకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
కూకట్ పల్లి,

“యదిహాస్తి తదన్యత్ర యన్నేహాస్తి నతత్ క్వచిత్" అనేది ప్రసిద్ధ సంస్కృత శ్లోకం. దీని అర్థం: "ఇక్కడ (మహాభారతంలో) ఏది ఉన్నదో అది అన్నిటా ఉంది. ఇక్కడ ఏది లేదో అది ఎక్కడా లేదు". ఈ విశేషం మహాభారత గ్రంథం యొక్క గొప్పతనాన్ని, సర్వవ్యాపకత్వాన్ని తెలియజేస్తుంది. మహాభారతం పద్దెనిమిది పర్వాలు మహేతిహాసం. ఆది పంచకము, యుద్ధ షట్కము, శాంతి సప్తకములని మూడు ప్రధాన భాగాలుగా పండితులు అధ్యయనం చేస్తారు. మహాభారతానికి శాంతి అంగిరసం. అంగారసాలనేకం.

వ్యాస భారతంలోనూ తిక్కన సోమయాజి ఆంధ్రీకరించిన మహాభారతంలోనూ శాంతి, అనుశాసనిక పర్వాలలో "రాజధర్మం" పై విస్తృతమైన, సమగ్రమైన పరిచయం ఉన్నది. ఇందులో రాజ్యపాలన, ఆర్థిక క్రమశిక్షణ, రాజ్యరక్షణ, రాజధర్మాలున్యాయ సూత్రాలను విపులంగా చర్చించడం జరిగింది.

పీఠిక

కురుక్షేత్ర మహాసంగ్రామంముగిసింది. కురు, పాండవులలో అయిదుగురు పాండవులు తప్ప ఎవరూ మిగలలేదు. కురు వృద్ధులూ , గురు వృద్ధులూ పరమపదించారు. ఇంతటి వినాశనానికి స్వయంగా తానే కారకుడిననే తీవ్ర పశ్చాత్తాపంతో ధర్మరాజు శోకసముద్రంలో మునిగిపోతాడు. రాజ్యాన్ని పరిపాలించాడు నిరాకరిస్తాడు. ఆ సమయంలో శ్రీకృష్ణుడు, ధర్మరాజును అంపశయ్యపై ఉన్న భీష్మ పితామహుని వద్దకు తీసుకువెళ్తాడు. ఇహపర సాధకములైన సమస్త ధర్మాలను అవగతం చేసుకొని అనుభవించిన భీష్ముడు, ధర్మరాజుకు చేసిన ధర్మోపదేశాలసారాంశమే ఈ రాజధర్మం.

తిక్కన సోమయాజి తాను నెల్లూరు మనుమసిద్ధి మంత్రిగా చేసిన అనుభవాన్ని, రాజకీయ పరిజ్ఞానాన్ని ఆంధ్ర మహాభారత రచనలో జోడించి, దానిని నేటి సమాజానికి అన్వయించేలా పద్య రూపంలో అందించారు.

**రాజు కర్తవ్యం**

రాజ్యాన్ని పరిపాలించే రాజు ఇంద్రియములకు బానిసయై ఉండకూడదు. ఇంద్రియములను అదుపులో ఉంచుకోవాలి. ఆత్మనిగ్రహం ఉండాలి. ముందుగా తనను తాను జయించాలి. తనను తాను జయించలేనివాడు రాజ్యాన్ని పాలించలేడు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే అరిషడ్వర్గాలను అదుపులో ఉంచుకోవడమే రాజు యొక్క ప్రథమ కర్తవ్యం.

"జిత కాముఁడు జిత క్రోధుఁడు"
జిత లోభుఁడు జిత మహా మోహుఁడునై"
జిత మదుఁడై జిత మత్సరుఁడై"
నరేంద్రుఁడు జగము నేలవలయున్"

కోరికలను, కోపాన్ని, అత్యాశను, మోహాన్ని, గర్వాన్ని, అసూయను పూర్తిగా జయించినవాడై ఉండాలి. అటువంటి వాడే నిజమైన రాజు. అటువంటి పాలకుడు ఈ జగత్తును ధర్మబద్ధంగా ఏలడానికి అర్హతను కలిగి ఉంటాడు. పాలన ప్రజారంజకంగా ఉండాలి. రాజు తన సొంత సుఖాల కంటే ప్రజల శ్రేయస్సుకే ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజలను కన్నబిడ్డల వలె రక్షించడమే రాజుకు పరమకర్తవ్యం. దీనిని భీష్ముడు 'గర్భవతి' జీవనముతో పోలుస్తూ అద్భుతంగా వివరించాడు.

"గర్భంబు దాల్చిన యింతి యెట్లు తన కిష్టంబైన"
కృత్యంబులు విడిచి గర్భరక్షణంబు సేయు నట్లు"
రాజును దన సుఖంబు గోరక ప్రజల హితంబు గోరవలయు"

గర్భం దాల్చిన స్త్రీ తన సొంత ఇష్టాయిష్టాలను, రుచులను, సుఖాలను పక్కన పెట్టి, కేవలం కడుపులోని బిడ్డ క్షేమం కోసమే ఎలా జీవిస్తుందో; పాలకుడు కూడా తన వ్యక్తిగత సుఖాలను, విలాసాలను త్యాగం చేసి, ఎల్లప్పుడూ తన రాజ్యంలోని ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలి. వారి ఆనందం కోసమే శ్రమించాలి. రాజు మృదువుగా ఉంటే రాజ్యం క్రమశిక్షణ తప్పుతుంది. మరీ కఠినాత్ముడైతే ప్రజలలో వ్యతిరేకత ఏర్పడి తిరుగుబాట్లు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకు రాజు మధ్యే మార్గంగా పాలన చేయాలి.

**కోశాగారం**:

రాజ్యపాలనకు, ప్రజల సంక్షేమానికి ధనం అవసరం. కోశాగారం బలంగా లేకపోతే రాజ్యాన్ని, సరిహద్దులను రక్షించడం సాధ్యం కాదు. అయితే ఆ ధనాన్ని అవసరమైనంత మేరకు ప్రజల నుండి సేకరించడం తప్పనిసరి. అది ఎలా సేకరించాలో తిక్కన కవిత్వంలో రెండు ప్రముఖ ఉపమానాలు కనిపిస్తాయి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:1(6), January: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd January 2022
Publication Date:10th February 2022
Publisher: Sucharitha Publication, India
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.01.120.3

"మధుకరము పుష్పముల రసమ మలినముగాౘ"
గోలు నట్లు ప్రజల వలనౘ గొనవలయు నృపుౘడు"

తేనెటీగ పువ్వుకు ఎటువంటి నష్టం కలిగించకుండా, దానికి ఎలాంటి మలినం అంటించకుండా, కేవలం అందులోని మకరందాన్ని మాత్రమే ఎలా తీసుకుంటుందో రాజు కూడా ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా, వారిని హింసించకుండా, వారి ఆర్థిక స్థితి దెబ్బతినకుండా పద్ధతిగా పన్నులను సేకరించాలి. ఆవు పొదుగు నుండి పాలు పితికేటప్పుడు దూడకు కావలసిన పాలను విడిచిపెట్టి, ఆవుకు బాధ కలగకుండా పాలు పితకాలి. అలాగే ప్రజల జీవనోపాధిని దెబ్బతీయకుండా పన్నుల వ్యవస్థ ఉండాలి.

**శిక్షావ్యవస్థ / దండనీతి**

రాజ్యంలో శాంతిభద్రతలు కాపాడటానికి దండన (శిక్ష) అవసరమే. కానీ అది పక్షపాతం లేకుండా, ఆవేశానికి లోనుకాకుండా ఉండాలి. దండనీతి సక్రమంగా ఉంటేనే సమాజం నడుస్తుంది. నేరస్థుడిని శిక్షించేటప్పుడు అతను చేసిన తప్పు యొక్క తీవ్రతను బట్టి మాత్రమే శిక్ష ఉండాలి. అంతేకాని, రాజు తన కోపంతోనో, అహంకారంతోనో మితిమీరిన కఠిన శిక్షలు విధిస్తే, అది ఆ రాజ్య వినాశనానికే దారితీస్తుంది. అలాకాక ఉదాసీనంగా ఉంటే అది అంతర్గతంగాప్రజల బాధ్యతా రాహిత్యాన్ని పెంచుతుంది. దానిని పట్టించుకోనట్లయితే యెడల రాజ్యం నాశనమవుతుంది.

"అపరాధము ననురూపముగాౘ"
దగ దండన సేయవలయుౘ గాని కడుౘ గడున్"
విపరీతముగాౘ జేసిన నదియును"
రాజ్య వినాశనమునకు హేతువగున్"

**మంత్రాంగం - గూఢచారి వ్యవస్థ**

రాజ్యం అనేది ఒక ఒంటరి చక్రం ఉన్న బండి లాంటిది. అది నడవాలంటే మంత్రులు, సలహాదారులు కావాలి. అలాగే రాజుకు గూఢచారులే కళ్లు.

"చారుల కన్నులౘ జూడక యారూఢిగౘ"
బనులు సేయు నధిపతి జగతిన్"
గూళుండై చెడు నిశ్చయ"
మారయ నది రాజధర్మ మగునే చెపుమా!"

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:1(6), January: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd January 2022
Publication Date:10th February 2022
Publisher: Sucharitha Publication, India
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.01.120.3

గూఢచారుల ద్వారా శత్రువుల కదలికలను తెలుసుకోవాలి. దేశంలో ప్రజాభిప్రాయాన్ని కూడా తనకు నమ్మకస్తులైన వేగుల ద్వారా తెలుసుకోవాలి.అలాకాక అవేవీ లేకుండా గుడ్డిగా పనులు చేసే పాలకుడు మూర్ఖుడై నాశనమవడం ఖాయం. అది ఏమాత్రం రాజధర్మం అనిపించుకోదు.

**శత్రు నిరోధం**

రాజు ఎల్లప్పుడూ జాగరూకుడై ఉండాలి. శత్రువు బలహీనుడని నిర్లక్ష్యం చేయకూడదు. సామ, దాన, భేద, దండోపాయాలను సమయానుకూలంగా వాడాలి.

* సామము: మొదట శాంతియుత రాయబారాలు జరపాలి.
* దానము: ఆర్థికపరమైన సర్దుబాట్లు లేదా బహుమతులతో లొంగదీసుకోవాలి.
* భేదము: శత్రువుల మధ్య చీలికలు తేవాలి.
* దండము: పై మూడు ఉపాయాలు పనిచేయనప్పుడే చివరగా యుద్ధం (దండము) ప్రకటించాలి.

**రాజధర్మాలు**:

రాజధర్మ పరిపాలన: ఒక రాజు దేశాన్ని ఎలా పాలించాలి? కోశాగారాన్ని ఎలా వృద్ధి చేయాలి? పన్నులు ఎలా వసూలు చేయాలి? వంటి సుపరిపాలన సూత్రాలు ఇందులో ఉన్నాయి.

ఆపద్ధర్మములు: సాధారణ సమయాల్లో పాటించే ధర్మాలు వేరు, దేశం లేదా రాజు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నప్పుడు పాటించవలసిన వ్యూహాత్మక ధర్మాలు వేరు. దీనిని భీష్ముడు ఇందులోనే వివరించాడు. ఆపత్కాలము నందు ప్రాణ రక్షణార్థమై, రాజ్య రక్షణార్థమై నిర్ణయాలను మార్చుకొని వచ్చును.

మోక్షధర్మము: లౌకిక జీవితం నుండి ఆధ్యాత్మికత వైపు సాగే ప్రయాణం, ఆత్మజ్ఞానం, బ్రహ్మవిద్య, యోగ సాధన వంటి పరమార్థ విషయాల విశ్లేషణ ఇందులో కనిపిస్తుంది. అహింసను త్రికరణ పాటించడం, కోరికలను త్యజించడం, కర్మఫలాన్ని ఆశించక పోవడం ద్వారా మోక్ష సాధనకు మార్గం.

ఆపద్ధర్మం సమాజ రక్షణకు ఉపయోగ పడేదైతే, మోక్ష ధర్మం ఆత్మోద్ధరణకు ఉపయోగపడుతుంది.

అనుశాసనిక పర్వంలో మానవుడు దైనందిన జీవితంలో పాటించవలసిన విధివిధానాలను నిర్దేశించడం కనబడుతుంది. దాన ధర్మాలు, సదాచారాల గురించి వివరించారు. కర్మ సిద్ధాంతం, స్త్రీధర్మాలను పితృదేవతారాధనను చెప్పడం జరిగింది.

Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.01.120.3

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:1(6), January: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 2nd January 2022*
*Publication Date:10th February 2022*
*Publisher: Sucharitha Publication, India*

**సమకాలీన సమన్వయం**

మహాభారతంలోని శాంతి, అనుశాసనిక పర్వాలలో తిక్కన గారు చిత్రించిన రాజధర్మం కేవలం రాజుల కాలానికే పరిమితం కాదు. ఇందులో చెప్పబడిన ప్రజారంజక పాలన సున్నితమైన పన్నుల విధానం నిష్పక్షపాత న్యాయం సమర్ధవంతమైన గూఢచర్య వ్యవస్థ వంటి సూత్రాలు నేటి ఆధునిక ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు, పాలకులకు కూడా అత్యుత్తమ సుపరిపాలనా నిఘంటువుగా మార్గదర్శకత్వం వహిస్తాయి.

**ముగింపు**

భీష్ముడు ప్రబోధించిన ఈ రాజనీతి అంశాలు సమకాలీన పాలకులకు అనుసరణీయము. నేటి పాలకులు వీటిని తమ పాలనకు అన్వయించుకుంటే తప్ప సుపరిపాలన సాధ్యం కాదు. చతుర్విధోపాయాలు సాటి రాజులపట్ల వ్యవహరించ వలసిన తీరును తద్వారా తన రాజ్యాన్ని శత్రు దుర్భేద్యంగా ఉంచుకోవటానికి మార్గనిర్దేశకాలు. పాలకులకు ప్రజల పట్ల కరుణాదృష్టిని వుండవలసినదిగా సూచిస్తాయి. ఆపద్ధర్మాలు, పాలనలో సమతుల్యత లోపించినప్పుడు రాజు అప్పటికప్పుడు పాలనను సరిదిద్దుకోవలసినప్పుడు కొన్నిసార్లు సాధారణ అంశాలను అతిక్రమించ వచ్చునని చెబుతాయి. ఈవిధంగా శాంతి, అనుశాసనిక పర్వాలలో భీష్ముడు ధర్మరాజుకు ఉపదేశించిన దౌత్య నీతులు, ఉత్తమ పాలనలో రాజు నిర్వహించవలసిన రాజధర్మాలు సార్వకాలీనాలు అనడంలో సందేహం లేదు.

ఉపయుక్త గ్రంథ సూచి

1. శ్రీమదాంధ్ర మహాభారతం శాంతి అనుశాసనిక పర్వములు - కవిత్రయం విరచితము : తితిదే ప్రచురణలు